అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- అసెంబ్లీలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 16: హుజూరాబాద్ నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించాలని, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కోరారు. నియోజకవర్గంలో సాగునీటి గోసను తీర్చాలని, కల్వల ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన ₹70 కోట్ల నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 8,500 ఎకరాలకు నీళ్లు అందుతాయని చెప్పారు. అలాగే హుజూరాబాద్, జమ్మికుంటలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం ₹16 కోట్లు అవసరమని, ఇప్పటికే 40 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఉప్పల్, శనిగరం, చల్లూర్, వావిలాల గ్రామాలను కొత్త మండలాలు చేయాలని కోరారు. 1200 సీఎంఆర్‌ఎఫ్ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరగా క్లియర్ చేయాలన్నారు. 72 వీవోల బిల్డింగులు కూడా పూర్తిచేయాలని కోరారు. హుజూరాబాద్ చిలుకవాగు బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ పూర్తయిందని, దాని పనులు పూర్తి చేయాలన్నారు. బల్దియా పరిధిలోని బోర్నపల్లి నుంచి ఇప్పల్‌నర్సింగాపూర్‌కు వెళ్లే రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తయిందని, పనులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే హుజూరాబాద్‌లో చాలా కుల సంఘాలకు భవనాలు కేటాయించామని, అందులో పద్మశాలీ, రెడ్డి, వైశ్య తదితర భవనాలు దాదాపు పూర్తయ్యాయని, మిగతా కుల సంఘాల భవనాలు కూడా కట్టించేందుకు నిధులివ్వాలని విజ్ఞప్తి చేశారు. వానకాలంలో కురిసిన వర్షాలకు చాలా చెక్ డ్యాములు దెబ్బతిన్నాయని, వాటిని తిరిగి పునరుద్ధరించాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

గంగాధర, ఫిబ్రవరి 16: చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, కొండగట్టు అంజన్న, నల్లగొండ నర్సింహస్వామి ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, నియోజకవర్గంలో లెదర్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వరద కాలువపై తూములు ఏర్పాటు చేయాలని, నారాయణపూర్ రిజర్వాయర్ ఎడమ, కుడి కాలువ పనులు పూర్తి చేయాలని, కొడిమ్యాల మండలం పోతారం చెరువు కట్ట ఎత్తు పెంచాలని, మిడ్ మానేరు సమస్యలను పరిష్కరించాలని కోరారు. గంగాధరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 442 OF 2022
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
B.Komuraiah & Others ...Opponents
NOTICE
To
O- 4 MOHAMMED LAL MOHAMMED , S/o. MOHAMMED ALI, H.No.6-6-1012/3, Shivajinagar, karimnagar.
O-5 BOOSA SHIVA KRISHNA , S/o. Laxminarayana, H.No. 7-88/2, Takies Road, Kothapally, Dist. Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on 11.03.2024 for your appearance. On that day you have to appear in person at 10.30 am be fore The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-AII

PLOT FOR SALE

★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★ I, Kongari Soujanya, D/o. Kongari Mohan Reddy @ Padigela Soujanya W/o. Padigela Shankar Reddy Age 27 years, R/o. H.No. 2-84/2, Gullapeta Village Jagtial Dist after Diversed changed my name as Kongari Soujanya D/o. Kongari Mohan Reddy.
NTK-311088

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తిమ్మాపూర్‌లో నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు, కార్మికులు

పెల్లుబికిన నిరసన

- దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొన్న కార్మిక సంఘాలు
- జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు

కలెక్టరేట్/తెలంగాణచౌక్/మానకొండూర్ రూరల్/ శంకరపట్నం/ చిగురుమామిడి / ముకరంపుర/ గంగాధర/ తిమ్మాపూర్/ హుజూరాబాద్ టౌన్/ వీణవంక , ఫిబ్రవరి 16: దేశ వ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా నగరంలో జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. మానకొండూర్ తహసీల్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కార్మికులు నిరసన తెలిపారు. శంకరపట్నంలో వామ పక్షాలు, అనుబంధ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. చిగురుమామిడి బస్టాండ్ నుంచి తహసీల్ కార్యాలయం వరకు సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ తీశారు. కరీంనగర్‌లోని సర్కిల్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. అలాగే, గంగాధర తహసీల్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు నిరసన చేపట్టారు. తిమ్మాపూర్‌లో సీఐటీయూ, ఏఐటీయూసీ, సీపీఎం, సీపీఐ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నినాదాలు, డప్పుచప్పుళ్లతో హోరెత్తించారు. వీణవంకలో సీఐటీయూ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి నుంచి తహసీల్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ తీశారు.

రేకుర్తి సమ్మక్క జాతర ప్రాంతంలో ఏర్పాటు చేసిన క్యూలైన్లు

భక్తుల స్నానాల కోసం కాలువకు వదిలిన నీళ్లు

సమ్మక్క జాతరకు భారీగా ఏర్పాట్లు

- ₹80 లక్షలు కేటాయించిన బల్దియా
- పూర్తికావస్తున్న పనులు

కార్పొరేషన్, ఫిబ్రవరి 16: నగరంలోని రేకుర్తి సమ్మక్క జాతరకు బల్దియా ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర కోసం బల్దియా ₹ 80 లక్షలు కేటాయించింది. జాతర నాటికి పనులన్నీ పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారు. ఇక్కడికి ప్రతిసారి సుమారు 4 లక్షల నుంచి 5 లక్షలకు పైగా భక్తులు తరలివస్తున్నారు. ఈసారి అంతకు మించి వస్తారని అధికారులు అంచనా వేసి ఏర్పాట్లు చేపడుతున్నారు.

రూ.30 లక్షలతో లైటింగ్

జాతరలో లైటింగ్ కోసం సుమారు ₹ 30 లక్షల మేరకు వ్యయం చేస్తున్నది. సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా లైటింగ్‌తో పాటు వాహనాల పార్కింగ్ స్థలంలోనూ జగిత్యాల రోడ్డు నుంచి జాతర గద్దెల వరకు, రేకుర్తి రోడ్డు నుంచి జాతర వరకు పూర్తిస్థాయిలో లైటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇందుకోసమే ఈసారి భారీగా వ్యయం చేస్తున్నారు. వీటితో పాటు కెనాల్‌కు ఇరువైపులా మట్టి, ఇతర పనులు చేపట్టేందుకు సుమారు ₹10 లక్షల మేరకు కేటాయించగా, బారికేడ్ల కోసం ₹2.50 లక్షలు ఖర్చు చేస్తున్నారు. తాత్కాలిక టాయ్‌లెట్లు, స్నానపు గదులు, బట్టలు మార్చుకునే గదుల కోసం ₹10 లక్షల మేరకు కేటాయించారు. మెరుగైన సదుపాయాల కోసం ₹5 లక్షలు, తాత్కాలిక కుళాయిల ఏర్పాటుకు ₹2.85 లక్షలు ఖర్చు చేస్తున్నారు. వీటితో ఇతర అన్ని పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా నగరపాలక సంస్థ నుంచి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జాతర వరకు అన్ని పనులు పూర్తి చేస్తాం. వాహనాల పార్కింగ్ స్థలం, స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్మిస్తున్నాం. గద్దెల వద్ద లైటింగ్, బారి కేడ్లను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం. అలాగే, భక్తులు సులువుగా దర్శనం, మొక్కులు చెల్లించుకునేలా చర్యలు తీసుకుంటున్నాం.

- యాదగిరి సునీల్‌రావు, మేయర్

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

- కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 16: హరితహారంలో భాగంగా జిల్లాలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆమె హరితహారంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ చేయడంతో పాటు వాటికి రిక్వస్లేషన్ చేపట్టాలని సూచించారు. అటవీ శాఖ అధికారుల సూచనల మేరకు మొక్కలు నాటాలని, జిల్లాలో పెరిగిన మొక్కలను తొలగించాల్సి వస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శి, పీఆర్, లోకల్ బాడీస్ అధికారుల అనుమతి ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. ఇంటింటికీ ఇచ్చే మొక్కల్లో పూలు, పండ్లు, కూరగాయల మొక్కలకు ప్రాధాన్యమివ్వాల న్నారు. ఇచ్చిన మొక్కల సంరక్షణను వారం రోజుల కోసారి పర్యవేక్షించాలని ఆదేశించారు. పాలీ ఫ్రీ నర్సరీలు తయారు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అటవీశాఖాధికారి బాలమణి, డీఆర్డీవో శ్రీధర్, డీఏవో ప్రియదర్శిని, మెప్మా పీడీ రవీందర్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

- మేయర్ వై సునీల్‌రావు

కార్పొరేషన్, ఫిబ్రవరి 16: కరీంనగర్‌లో వేసవిలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. స్థానిక 38వ డివిజన్‌లో రూ. 29 లక్షలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, విద్యానగర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం వెండింగ్ జోన్ ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకునే వీలు కల్పించామన్నారు. స్మార్ట్‌సిటీ, సీఎం అస్యూరెన్స్ నిధులతో చేపట్టిన పలు పనుల్లో సమస్యలు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి మరమ్మతులు చేయిస్తామన్నారు. కాళేశ్వరం జలాలతో గత ఐదేళ్లు ఎల్‌ఎండీ నిండుకుండలా ఉందని, ఇప్పుడు కూడా ప్రభుత్వం ఎల్‌ఎండీ నీటిమట్టం తగ్గకుండా చూడాలన్నారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

నగర ప్రజలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. 19వ డివిజన్‌లో పునర్నిర్మాణం చేసిన పోచమ్మ ఆలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు కచ్చు రవి, ఎదుర్ల రాజశేఖర్, ఆయా డివిజన్ల ప్రజలు, బల్దియా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

38వ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

'సహకార' ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

కొత్తపల్లి, ఫిబ్రవరి 16: కరీంనగర్ జిల్లా సహకార శాఖ నాన్–గెజిటెడ్ ఉద్యోగుల సంఘం డైరీని శుక్రవారం సహకార సంఘ భవనంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్య, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'ప్రతిభా పరీక్ష'

జమ్మికుంట, ఫిబ్రవరి16: పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల కోసం 'ప్రతిభా పరీక్ష'లకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను మండల విద్యాధికారి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, న్యూమిలీనియం పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ప్రశ్నాపత్రాలను విద్యార్థులకు అందించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టాలెంట్ టెస్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇక్కడ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సందేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి, విద్యార్థులు, తదితరులున్నారు.

అల్పాహారం కోసం విరాళం

చెక్కు అందజేస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బాధ్యులు

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 16: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం పెట్టడానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్, జమ్మికుంట ఎస్ఆర్‌కే డెయిరీ ఆధ్వర్యంలో రూ. 8 లక్షల విరాళం అందించినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 5 లక్షలు, జమ్మికుంట ఎస్ఆర్‌కే డెయిరీ ఆధ్వర్యంలో రూ. 3 లక్షల విలువైన చెక్కును శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు నర్సింగారావు, ప్రభాకర్ రావు, ఆనంద రెడ్డి, రాజమౌళి, గిరిధర్, కేశవరెడ్డి, ఎస్ఆర్‌కే డెయిరీ సభ్యులు పాల్గొన్నారు.

యూనిసెఫ్ సహకారం అభినందనీయం

కలెక్టరేట్, ఫిబ్రవరి16: జిల్లాలో పారిశుధ్యం మెరుగుపరచడంలో యూనిసెఫ్ సహకారం అందించడం అభినందనీయమని కలెక్టర్ పమేలా సత్పతి కొనియాడారు. సమ్మక్క జాతర నేపథ్యంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక ప్రచార సామగ్రిని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆమె యూనిసెఫ్ రాష్ట్ర ఇన్‌చార్జి వెంకటేశ్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, యూనిసెఫ్ రాష్ట్ర కన్సల్టెంట్ సుబ్బారెడ్డి, జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పాలిబ్యాగ్ ఫ్రీ నర్సరీలను తయారు చేయాలి

కార్పొరేషన్, ఫిబ్రవరి 16: జిల్లాలోని మున్సిపాలిటీల్లో పాలి బ్యాగ్ ఫ్రీ నర్సరీలను తయారు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హరితహారంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, బల్దియా అధికారులు పాల్గొన్నారు.

నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

శంకరపట్నం, ఫిబ్రవరి 16: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్, అనుబంధ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'ఉద్యోగులకు మద్దతుగా ఉంటాం'

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 16: ఎస్‌యూలో తాత్కాలిక పద్ధతిలో పని చేస్తున్న వారిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించేందుకు యూనివర్సిటీ ఈసీ సభ్యుల మద్దతు ఉంటుందని సభ్యులు దీపిక, ఉమాదేవి, రామకృష్ణ, వేణు, శ్రీనివాస్, మొగిలయ్య, తదితరులు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. జీవో నంబర్ 1222 ప్రకారం యూనివర్సిటీలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను టెండర్ ద్వారా ఔట్ సోర్సింగ్ విధానంలోకి మార్చడంపై ఈసీ సభ్యులకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

శంకరపట్నం, ఫిబ్రవరి 16: కేశవపట్నం సమ్మక్క, జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ ఏసీ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. అధికారులు, జాతర కమిటీ సభ్యులతో శుక్రవారం ఆయన మాట్లాడి ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి డీ నర్సయ్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌బాబు, పూజారి సారయ్య, జాతర కమిటీ సభ్యులు గుర్రం శ్రీనివాస్, గుర్రం బుచ్చయ్య, కోటిలింగం పాల్గొన్నారు.

విద్యాలయాల్లో 'స్నేహిత'

మానకొండూర్ రూరల్/ గంగాధర/ చిగురుమామిడి/ తిమ్మాపూర్/ హుజూరాబాద్ టౌన్/ సైదాపూర్, ఫిబ్రవరి 16: మానకొండూర్ మండలం అన్నారం, కొండపల్కల, గంగాధర మండలం కురిక్యాల, గట్టుభూత్కూర్, చిగురుమామిడి మండలం రేకొండ ప్రభుత్వ పాఠశాలల్లో స్నేహిత కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవోలు వేణుకుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, అరుణ రమాదేవి, రేణుక, ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, రాజిరెడ్డి, విజయలక్ష్మి, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్‌లోని కేంద్రీయ విద్యాలయం, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, రామకృష్ణ కాలనీలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల్లో స్నేహిత కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో సబిత, 1098 హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని దమ్మక్కపేట మైనారిటీ గురుకులంలో 'స్నేహిత' కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత హాజరై, వివిధ అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో నర్సింహారెడ్డి, ఏఈవో సతీశ్, వైద్యాధికారి డాక్టర్ మధుకర్, ఆరోగ్య పర్యవేక్షకుడు ఎస్ రమేశ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ తిరుమల, సోషల్ వర్కర్ రోహిణి, ఏఎన్ఎం రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే హుజూరాబాద్‌లోని టెట్రా హెడ్రన్ మోడల్ హైస్కూల్‌లో స్నేహిత కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి శాంత హాజరై మాట్లాడారు. 18 ఏండ్లలోపు పిల్లలకు ఏదైనా సమస్య వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేశ్, ఐసీపీఎస్ రమేశ్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్‌వైజర్ కుమారస్వామి, ఏవో సునీల్‌కుమార్, ఆర్పీ సమీనా, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కెపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన స్నేహిత కార్యక్రమంలో న్యాయవాది, వెన్కెపల్లి ఎంపీటీసీ జంపాల సంతోష్ పాల్గొని బాలికా, మహిళా చట్టాల గురించి విద్యార్థినులకు వివరించారు. హెచ్ఎం దేవేందర్‌రెడ్డి, కార్యదర్శి తిరుమల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప, మహిళా సమాఖ్య నాయకురాలు రేణుశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కిట్స్‌లో సాంకేతిక సెమినార్

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 16: హుజూరాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ కళాశాల సమావేశ మందిరంలో శుక్రవారం సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఇన్నోవేటివ్ కాంక్రీట్ ఇన్ ద ఫ్యూచర్ ఆఫ్ బిల్డింగ్ మెటీరియల్స్' అంశంపై సాంకేతిక సెమినార్ నిర్వహించారు. దీనికి ఆదిత్య బిర్లా సిమెంట్ కంపెనీ టెక్నికల్ సర్వీసెస్ తెలంగాణ రీజనల్ హెడ్ ఎన్ శ్రీనివాసరావు హాజరై, సిమెంట్ రకాలు, ఫైనింగ్ ఫ్లోర్ కాంక్రీట్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాంక్రీట్ టెక్నాలజీ సబ్జెక్టులో యూనివర్సిటీ పరీక్షల్లో ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థిని సోనియాకు ప్రశంసాపత్రం, నగదు బహుమతిని అందజేసి సన్మానించారు. సమావేశంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే శంకర్, కళాశాల సివిల్ ఇంజినీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 16: కెల్లేడు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కనకం అనిల్‌కుమార్ సోదరుడు రాజేందర్ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పరామర్శించారు. వారి వెంట జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు రావుల రమేశ్, మాతంగి పుల్లయ్య, ఆడెపు రాజేశం, తదితరులున్నారు.

నేత్రపర్వంగా వాహన సేవలు

అట్టహాసంగా అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం

అగ్నిప్రతిష్ఠ చేస్తున్న అర్చకులు

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 16: జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సూర్యప్రభ వాహన సేవ, సాయంత్రం చంద్రప్రభ వాహన సేవలు నేత్రపర్వంగా సాగాయి. ఉదయం ఆలయంలో సూర్యరశ్మితో అగ్నిని పుట్టించి వైభవంగా అగ్ని ప్రతిష్ఠ చేశారు. వివిధ హోమాలు, నిత్యపూర్ణాహుతి చేశారు. గర్రెపెల్లి మహేశ్వరశర్మ ప్రవచనం, జానపద సినీ నేపథ్య గాయకుడు జడల రమేశ్ బృందం భక్తి సంగీత విభావరి అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకన్న, అర్చకులు లక్ష్మీనారాయణాచార్యులు, నాగరాజాచార్యులు, వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థికి చికిత్స

విఘ్నేష్‌ను పరీక్షిస్తున్న డాక్టర్ అజయ్‌కుమార్

విద్యానగర్, ఫిబ్రవరి 16: జమ్మికుంట మండలం కోరపల్లికి చెందిన విఘ్నేష్ 8వ తరగతి చదువుతున్నాడు. ఆర్‌బీఎస్‌కే బృందం పాఠశాలను సందర్శించినప్పుడు విఘ్నేష్‌కు రక్తహీనత ఉందని గుర్తించారు. వెంటనే జమ్మికుంట ప్రభుత్వ దవాఖానకు తరలించాలని తల్లిదండ్రులకు సూచించారు. జమ్మికుంట వైద్యులు పరీక్షలు చేసి నాలుగు గ్రాముల హిమోగ్లోబిన్ ఉందని కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించాలని సూచించారు. దవాఖానలో విఘ్నేష్‌కు పిల్లల వైద్యులు డాక్టర్ అజయ్‌కుమార్, వరప్రసాద్ పరీక్షలు చేశారు. రక్తం అవసరం కాగా దవాఖాన సూపరింటెండెంట్ వీరారెడ్డి వెంటనే ఇవ్వాలని బ్లడ్ బ్యాంక్ సిబ్బందిని ఆదేశించారు. కాగా, విఘ్నేష్‌కు డాక్టర్ అజయ్‌కుమార్ ఆర్థిక సాయం అందించారు.

క్రీడలతో మానసికోల్లాసం

కొత్తపల్లి, ఫిబ్రవరి 16: క్రీడలతో శారీరక, మానసికోల్లాసం కలుగుతుందని డీఈవో సీహెచ్ జనార్దన్‌రావు పేర్కొన్నారు. కరీంనగర్‌లోని మానేరు పాఠశాలలో ఖేలో మానేర్ పేరిట నిర్వహించిన క్రీడాపోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, ఒలింపిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేశ్‌రెడ్డి, డీసీఈబీ కార్యదర్శి మారం స్వదేశ్‌కుమార్, ప్రిన్సిపాళ్లు రాజు చాకో, సరితారెడ్డి, పీఈటీలు సిలివేరి మహేందర్, తిరుపతి, మహేందర్ నాయక్, జహేద, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డీపీఆర్వో బదిలీ

కలెక్టరేట్, ఫిబ్రవరి 16: కరీంనగర్ డీపీఆర్వో అబ్దుల్ కలీం హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. హనుమకొండ జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్‌కుమార్‌ను ఇక్కడికి బదిలీ చేస్తూ సమాచార శాఖ కమిషనర్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు. కాగా, ఈయన సోమవారం విధుల్లో చేరనున్నట్లు అధికారులు తెలిపారు.

ముగ్గురి పోలీసు కస్టడీ

రాంనగర్, ఫిబ్రవరి 16: నగరంలోని 17వ డివిజన్ కార్పొరేటర్ భర్త కోల ప్రశాంత్, 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త కృష్ణా గౌడ్, ఏలేటి భరత్ రెడ్డిని భూ వివాదానికి సంబంధించిన కేసులో కోర్టు రిమాండ్ విధించగా, శుక్రవారం ఉదయం 10 నుంచి శనివారం ఉదయం 10 గంటల వరకు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్ పోలీస్ కస్టడీకి తీసుకున్నట్లు సమాచారం. ముగ్గురి ఇండ్లల్లో తనిఖీలు చేపట్టి, కేసుకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

పాఠశాలను సందర్శించిన డీఈవో

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 16: జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం డీఈవో జనార్దన్ రావు సందర్శించారు. ఆయన వెంట సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రయాణికుల మన్ననలు పొందాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 16: సమక్క జాతరకు వెళ్లే ప్రయాణికుల మన్ననలు పొందేలా సేవలందించాలని ఆర్టీసీ ఆర్ఎం సుచరిత సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో డిపో–1, 2 సిబ్బందితో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, డీఎంలు మల్లయ్య, మల్లేశం పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 16: మండలంలోని దుర్శేడ్ రైతు వేదికలో వరి, మక్కలో చీడపీడల నివారణ చర్యలపై దుర్శేడ్, గోపాల్‌పూర్, చేగుర్తి, నల్లగుంటపల్లి, బొమ్మకల్ గ్రామాల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి ప్రియదర్శిని, ఏవో సత్యం, తదితరులు పాల్గొన్నారు.

సింగాపూర్‌లో రెండిళ్లలో చోరీ

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 16: మండలంలోని సింగాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల ప్రమీల, తుమ్మ వెంకట్‌రెడ్డి కుటుంబాలు ఇండ్లకు తాళాలు వేసి రెండు రోజుల క్రితం మేడారం జాతరకు వెళ్లాయి. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండిళ్ల తాళాలు పగులగొట్టి, ప్రమీల ఇంట్లో రూ. 65 వేల నగదు, రూ. 30 వేల విలువైన బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. వెంకట్‌రెడ్డి ఇంట్లో ఎలాంటి వస్తువులు పోలేదు. ఎస్ఐ సాంబయ్యగౌడ్ వచ్చి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, గ్రామ పరిధిలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

బీమా ఉద్యోగుల నిరసన

విద్యానగర్, ఫిబ్రవరి 16: పంటకు మద్దతు ధర హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా రైతులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఎల్ఐసీ ప్రధాన ఉద్యోగుల సంఘం నాయకులు స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. యూనియన్ కరీంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వామన్ రావు, నాయకులు రవీంద్రనాథ్, రాంమోహన్‌రావు, సూర్యకళ, బసవేశ్వర్, ఆనందం, మహేశ్, బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

కలెక్టరేట్/ తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 16: సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ టీఎన్జీవోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లో, ఎల్ఎండీలోని ఇరిగేషన్ కార్యాలయంలో ఉద్యోగులు భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, టీఎన్జీవోస్ తిమ్మాపూర్, గన్నేరువరం యూనిట్ అధ్యక్షుడు పోలు కిషన్, నాయకులు పాల్గొన్నారు.

అధికారుల బాధ్యతల స్వీకరణ

జమ్మికుంట, ఫిబ్రవరి 16: పట్టణ సీఐగా రవి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌గా ఎండీ అయాజ్ బాధ్యతలు చేపట్టగా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి, స్వాగతం పలికారు.

ఘనంగా అనాథ పిల్లల జన్మదిన వేడుకలు

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి16: పట్టణంలోని బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పది మంది అనాథ పిల్లల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. అనాథ పిల్లల చదువుల కోసం ఆయన రూ.25వేలు, మహిళా సంఘ గ్రూపు మహిళలు తమ ఒక రోజు కూలి డబ్బులు రూ.పదివేలు అందజేశారు.